## క్లుప్తంగా...

### నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

**పోచారం:** పోచారం సబ్‌స్టేషన్ పరిధిలోని కరెంట్ తీగల కింద చెట్ల కొమ్మలు తొలగింపు పనుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సతీష్ కుమార్ తెలిపారు. పోచారం, ఇన్ఫోసిస్ ప్రధాన ద్వారం పరిసరాలు, డాక్టర్స్ కాలనీ, సెరీన్ హిల్స్ కౌంటీలకు మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

### సీఎంఆర్‌టీసీలో టెక్నో కార్నివాల్



మాట్లాడుతున్న డైరెక్టర్ రాజిరెడ్డి

**మేడ్చల్‌రూరల్:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలోని సీఎంఆర్ టెక్నికల్ కళాశాలలో టెక్నో కార్నివాల్ 2 కె 23 కార్యక్రమం నిర్వహించారు. రెండు రోజుల పాటు సాగిన కార్యక్రమంలో విద్యార్థులు పేపర్ ప్రజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంఆర్ గ్రూప్ కార్యదర్శి గోపాల్‌రెడ్డి, ఎల్ అండ్ టీ టెక్నాలజీస్ మేనేజ్ మహేశ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి వసంతలత, వైస్ చైర్మెన్ అభినవ్‌రెడ్డి, డైరెక్టర్ రాజిరెడ్డి, డీన్ అలిబేగ్,దర్శోజిరావు, సృజన్ రాజు, పీఆర్వో దుర్గాప్రసాద్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత



**కీసర:** అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు మంత్రి మల్లారెడ్డి తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థికంగా సహాయం చేయడం అభినందనీయమని కీసర గ్రామ సర్పంచ్ నాయకపు మాధురి అన్నారు. సోమవారం కీసరలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబాలకు మంత్రి మల్లారెడ్డి తరఫున రూ 5 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. భోగారం గ్రామంలో ఇద్దరి కుటుంబసభ్యులకు రూ 5 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు గన్నోర్ల సత్యనారాయణ భూపాల్ పరుశరాం, దాసు, చినింగని బాల్‌రాజ్, గోరంటి ప్రవీణ్, సుమన్‌బన్ని, రాగుల గణేష్, పరమేష్‌యాదవ్, మహేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ నిర్మాణానికి విరాళం



**శామీర్‌పేట్:** ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని కేశ్వాపూర్ సర్పంచ్ ఇస్తారి అన్నారు. మూడుచింతలపల్లి మండలం, కేశ్వాపూర్ గ్రామంలో కొనసాగుతున్న శ్రీ సిద్ధప్ప రామలింగేశ్వర దేవాలయ నిర్మాణానికి కేశ్వాపూర్‌కు చెందిన అనంతరెడ్డి రూ. 2 లక్షలు సోమవారం సర్పంచ్‌కు అందజేశారు. గ్రామస్తులు తరఫున సర్పంచ్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- బీసీ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి ఝాన్సీరాణి

**సాక్షి,మేడ్చల్ జిల్లా:** ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా బీసీ అభివృద్ధి శాఖ అధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికి చేరవేయడంలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నామని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వెనుకబడిన అభివృద్ధి శాఖ అధికారి టి.ఝాన్సీరాణి తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎలాంటి అక్రమాలకు చోటివ్వకుండా కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తున్నట్లు ఆమె తెలిపారు. కొందరు వ్యక్తులు కావాలని తనపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తనపై ఆరోపణలు చేసిన వారిపై పరువునష్టం దావా వేయనున్నట్లు తెలిపారు.

### ఇళ్ల స్థలాలు మంజూరు చేయండి



వినతి అందజేస్తున్న ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్:** పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని అవుషాపూర్ గ్రామస్తులు కోరుతున్నారు. ఈ మేరకు సోమవారం ఎంపీపీ సుదర్శన్‌రెడ్డితో కలిసి మేడ్చల్ జిల్లా కలెక్టర్ కారాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేనంబర్ 96లో 5 ఎకరాల సర్కారు భూమి ఉందని, ఇందులో మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ గతంలో పేదలకు 200 మందికి పట్టాలు అందజేశాసినట్లు తెలిపారు. 2017లో గ్రామంలోని 48 మందికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేశారన్నారు. తమకూ న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మశ్చేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గ్రామానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ఆదర్శం తెలంగాణ

- ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- కొర్రెముల్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం
- హాజరైన మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ వాణీ దేవి, రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



మాట్లాడుతున్న జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**ఘట్‌కేసర్:** అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఘట్‌కేసర్ మండలం, కొర్రెముల్‌లోని చెరుకు బాలయ్య గార్డెన్‌లో బీఆర్ఎస్ మండల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమావేశంలో మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ వాణీ దేవి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధీర్‌రెడ్డి, బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు కరెంట్ ఎప్పుడు పోయేది, వచ్చేది తెలిసేది కాదన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. వరిలో పంజాబ్‌ను, మిర్చి సాగులో ఏపీని వెనక్కి నెట్టామని, పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచిపెడుతుందని, పరిశ్రమలు మూసి వేస్తుందన్నారు. బీఆర్ఎస్ నుంచి బీజేపీకిలోకి వెళ్లిన నాయకులకు బీఆర్ఎస్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.

**ఇంటికి పెద్ద కొడుకు కేసీఆర్:మంత్రి మల్లారెడ్డి**

ముఖ్యమంత్రి కేసీఆర్ వృద్ధులకు రూ. 2016 పెన్షన్ అందజేస్తూ ఇంటికి పెద్ద కొడుకులా ఆదుకుంటున్నాడన్నారు. గృహలక్ష్మి పథకంలో 60 గజాల భూమి ఉన్న ప్రతి నిరుపేదకు ఇళ్లు నిర్మించుకునేందుకు రూ. 3 లక్షలు ఆర్థికసాయం అందజేస్తుందన్నారు.



హాజరైన కార్యకర్తలు, నాయకులు

**కార్యకర్తలే పార్టీకి బలం...**

ఎమ్మెల్సీ వాణీదదేవి, బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలమన్నారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎంత అభివృద్ధి చేసిన విమర్శలు తప్పవన్నారు. ప్రభుత్వ భూమిలో ఇంటి నిర్మాణం చేసుకున్న వారు జీఓ 59 కింద క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు.

**ఉద్యమకారులు, యువతకు గుర్తింపు లేదు...**

తెలంగాణ సాధనలో ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమ కారులు, యువతకు పార్టీలో ప్రాధాన్యం ఇవ్వడం లేదని పలువురు కార్యకర్తలు వాపోయారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, రెండు పడకల ఇళ్లపై ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నామన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దయాకర్‌రెడ్డి, నాయకులు రమేశ్, కొండల్‌రెడ్డి, పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి, అంజిరెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యం:**

**పోచారం:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం అన్నోజిగూడలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ పోచారం మున్సిపాలిటీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ.. కర్నాటక, చత్తీస్‌ఘడ్, ఏపీ తదితర రాష్ట్రాల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. దేశ రాజకీయాల్లో కేసీఆర్ చక్రం తిప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కుల, మత బేధాలతో చిచ్చురేపుతున్న పార్టీలకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు మధ్య అంతరం ఏర్పడిందన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అభివృద్ధి.. సంక్షేమానికి ప్రాధాన్యం



చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి మల్లారెడ్డి



నాగారం మున్సిపాలిటీ వాటర్ ట్యాంక్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

**కీసర:** మున్సిపాలిటీల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో రూ.1.10 కోట్లతో చేపట్టిన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన, మున్సిపాలిటీ పరిధిలోని 84 మంది లబ్దిదారులకు 58,59, జీవోల ప్రతాలు, 34మందికి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకోసం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లి కోసం ఆర్థిక సాయం అందజేస్తున్న ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న నిరుపేదలకు జీ.వో 58, 59 కింద పట్టాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. శివారు ప్రాంతాల్లోని మున్సిపాలిటీల్లో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అందులో భాగంగా అవసరమైన చోట కొత్తగా ట్యాంకులు, సంప్‌ల నిర్మాణం, కొత్త పైప్‌లైన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. త్వరలో సుమారు రూ.200 కోట్లతో రాంపల్లి చౌరస్తా నుంచి ఘట్‌కేసర్ వరకు ప్రధాన రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. పలు కాలనీల్లో వరదనీటి సమస్యను పరిష్కరించేందుకు రూ 8 కోట్లతో కాలువ నిర్మాణ పనులు చేపట్టనున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కమిషనర్ వాణీరెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, డిప్యూటీ తహసీల్దార్ రెహమాన్, బీఆర్ఎస్‌నేతలు తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణపై బీజేపీ మాట నిలబెట్టుకోవాలి

**మేడ్చల్‌రూరల్:** పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించకుండా బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాటను విస్మరిస్తే తగిన గుణపాఠం చెబుతామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నరేశ్ మాదిగ అన్నారు. మాదిగల సంగ్రామ యాత్ర సోమవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొనసాగింది. ఎస్సీ కాలనీలో జరిగిన ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్రకులాల పేదలకు రిజర్వేషన్లు కల్పించిన బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయకపోవడం సామాజిక వివక్షకు నిదర్శనమన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో తప్పనిసరిగా బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ కోసం చేపట్టిన పాదయాత్ర విజయవంతం చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుండ భానుచందర్ వారిని సన్మానించారు. కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు చిరంజీవి, రాష్ట్ర కార్యదర్శి ప్రణీత్, జిల్లా కన్వీనర్ ప్రణయ్, మండల అధ్యక్షులు పరశురాం, నాయకులు కుండ భానుచందర్, రవి, శివ, మహేశ్, తిరుపతి, యాదగిరి, బాలనర్సింహ్మ ,నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు నరేశ్

## దరఖాస్తులను పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి

**సాక్షి,మేడ్చల్ జిల్లా :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలందించిన 97 ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై ప్రజావాణిలో రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ప్రజావాణికి గతంలో వచ్చినా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా పరిశీలన చేసి పరిష్కరించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ లిగ్యానాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కిడ్నీ వ్యాధి బాధితులకు అండగా ఉంటాం

**ఘట్‌కేసర్:** కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం అండగా నిలిచిందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రూ. కోటితో ఏర్పాటు చేసిన ఐదు పడకల డయాలసిస్ కేంద్రాన్ని సోమవారం ఆయన మున్సిపల్ చైర్ పర్సన్ పావనీ యాదవ్, వైస్ చైర్మన్ మాధవరెడ్డి, వైద్యాధికారి కోట్య నాయక్‌తో కలిసి ప్రారంభించారు. రూ. 25 లక్షలతో నిర్మిస్తున్న ముస్లింల శ్మశాన వాటిక, మేరు కమ్యూనిటీ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ రాంరెడ్డి, నాయకులు అంజిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జంగయ్యయాదవ్, కుతుబ్, ఖయూమ్, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి తదితరులు

### కంటి వెలుగు శిబిరం ప్రారంభం

**మేడ్చల్‌రూరల్:** మండల పరిధిలోని పూడూర్ గ్రామంలో సోమవారం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని వైస్ ఎంపీపీ వెంకటేశ్, గ్రామ సర్పంచ్ బాబుయాదవ్ ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం వైద్యులు పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు.

**కంటి వెలుగు పరిశీలన...**

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం జిల్లా వైద్యాధికారి నారాయణ పరిశీలించారు. పూడూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి వైద్యులు, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సర్పంచ్ బాబుయాదవ్, ఉపసర్పంచ్ వెంకటేశ్, ఎంపీటీసీ రఘు, గ్రామ కార్యదర్శి ఉమాదేవి, వార్డు సభ్యులు లింగమ్మ, శశికుమార్‌యాదవ్, హన్మంతరెడ్డి, జనార్ధన్ యాదవ్, వైద్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయండి

**ఘట్‌కేసర్:** చౌదరిగూడలో రాత్రికి రాత్రి వెలుస్తున్న అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతూ కొర్రెముల్ గ్రామానికి చెందిన దళితులు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సర్వేనంబర్ 869లోని 11.32 ఎకరాల భూమిలో 9 మంది దళితులకు భూమి ఉంది. ఈ భూమిపై కొంత కాలంగా కోర్టులో కేసు నడుస్తుంది. అయితే కొందరు వ్యక్తులు కోర్టు ఆదేశాలను లెక్క చేయకుండా రాత్రి వేళల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కోర్టు తీర్పు వచ్చే వరకు ఆగాలని కోరగా తమపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. దీనిపై మండల అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన వారిలో నాగలక్ష్మీ, అమృత, దేవమ్మ, నర్సమ్మ, కమలమ్మ, జంగయ్య, పెంటమ్మ, సురేశ్, యాదగిరి, ప్రకాశ్, సుజాత ఉన్నారు.

### చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

**మేడ్చల్:** అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న పోషణ పక్షంలో భాగంగా గౌడవెల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం చిరుధాన్యాల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ చిన్నారులు, కౌమార దశలో ఉన్న బాలికల ఆరోగ్యానికి చిరుధాన్యాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. అరికలులు, మినుములు, కొర్రలు, రాగులు,సజ్జలు, పెసర్లు వంటి చిరుధాన్యాలను రోజువారి తీసుకునే ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈశ్వరచంద్ర ఫౌండేషన్ ద్వారా తల్లులకు, పిల్లలకు టిఫ్ బాక్సులను అందజేశారు.



టిఫిన్ బాక్సులు అందజేస్తున్న సర్పంచ్

### దివ్యాంగుల సంక్షేమానికి కృషి

**జవహర్‌నగర్:** రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మేయర్ మేకల కావ్య అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని డ్వాక్రా భవన్‌లో సోమవారం దివ్యాంగులకు ఆర్టీసీ ఆధ్వర్యంలో బస్‌పాస్ మేళా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగులకు సకల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. వారికి విద్య, ఉద్యోగ అవకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిందన్నారు. రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. దివ్యాంగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులే తమ వద్దకు వచ్చి బస్‌పాస్‌లను అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, ఆర్టీసీ అధికారి శ్రీనివాస్, దివ్యాంగుల సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతి శ్రీధర్, రాము, సదానందం, మేల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు బస్‌పాస్‌లను అందజేస్తున్న మేయర్ కావ్య

### ఆస్తి పన్ను చెల్లించి రాయితీ పొందండి

**మేడ్చల్‌రూరల్:** ఆస్తిపన్నును ఈ నెల 30 లోగా చెల్లించి ప్రభుత్వం అందిస్తున్న 5 శాతం రాయితీని పొందాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ రాములు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పన్ను రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పన్ను రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పన్నులను సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. మొండి బకాయిదారులు సకాలంలో పన్నులు సక్రమంగా చెల్లించి జరిమానాల నుంచి బయటపడాలని లేని పక్షంలో చర్యలు తప్పవన్నారు.

### పాఠశాల నిర్వాహకులపై చర్యలు



రాచకొండ సీపీని కలిసిన విద్యార్థి,అతడి కుటుంబ సభ్యులు

**కీసర:** చీర్యాల గ్రామ రెవెన్యూపరిధిలోని స్వామి నారాయణ గురుకుల పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన విన్యాసంలో గాయపడిన విద్యార్థి తుమ్మల హనివర్ధన్‌రెడ్డి వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ అన్నారు. సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో గాయపడి విద్యార్థితోపాటు, అతడి కుటుంబసభ్యులు కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీపీ బాలుడికి న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చిన్నల పిల్లల పరిరక్షణ కు కమిషనరేట్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీపీ పేర్కొన్నారు.

## ప్రశాంతంగా 10 వ తరగతి పరీక్షలు ప్రారంభం

**మేడ్చల్:** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మేడ్చల్ మండల పరిధిలోని పది పరీక్షా కేంద్రాల్లో 2070 మంది విద్యార్థులకు గాను 2066 మంది పరీక్షలకు హాజరయ్యారు. నలుగురు గైర్హాజరయ్యారు.



పరిగెత్తుతున్న విద్యార్థి

**కీసర మండలంలో..**

**కీసర:** మండలంలో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నాగారం మున్సిపాలిటీ పరిధిలో విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ ఆల్‌దబెస్ట్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ శశిధర్ పేర్కొన్నారు. కాప్రాలో 4356 మంది విద్యార్థులకు గాను 4345 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. రూరల్ ప్రాంతంలోని 7 సెంటర్లలో 1461 మంది విద్యార్థులకు గాను 1457మంది పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ వివరించారు.



జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల వద్ద విద్యార్థులు

**ఏనిమిది మంది గైర్హాజరు**

శామీర్‌పేట మండల పరిధిలో 1458 మంది విద్యార్థులకు గాను 1450 మంది విద్యార్థులు మొదటి రోజు పరీక్షకు హాజరయ్యారని, 8 మంది గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి వసంతకుమారి తెలిపారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలో 847 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, నలుగురు గైర్హాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## దొడ్డి కొమురయ్య పోరాటం స్ఫూర్తిదాయకం

డీఆర్ఓ లింగ్యానాయక్

**సాక్షి,మేడ్చల్ జిల్లా:** తెలంగాణ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య పోరాటం భావి తరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 96వ జయంతి సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అమరుడైన దొడ్డి కొమరయ్య జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం 2023 ఏప్రిల్ 2న ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. నిజాం నిరంకుశ పాలన, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా సాగిన పోరాటంలో అమరుడైన దొడ్డి కొమురయ్య సేవలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సభకు ప్రారంభానికి ముందు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఝాన్సీరాణితో కలిసి డీఆర్‌ఓ జ్యోతి ప్రజ్వలన చేశారు. దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీఓ శ్రీనివాస్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, శేఖర్, గొల్ల, కురుమ కుల సంఘాల నాయకులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

**శామీర్‌పేట్:** దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. జగ్గంగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుద్ధి శ్రీనివాస్, వెంకటేష్, శ్రీశైలం, మల్లేష్, సుధాకర్, వీరేశ్, మహంకాళి పాల్గొన్నారు.

**కీసర మండలంలో..**

మండలంలోని వివిధ గ్రామాలతోపాటు, నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో సోమవారం దొడ్డికొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చీర్యాల గ్రామంలో జరిగిన కారర్యక్రమంలో ఎంపీపీ ఇందిరా లక్ష్మీనారాయణ, జెడ్పీ వైస్ చైర్మెన్ బెస్తవెంకటేష్, సర్పంచ్ తుంగ ధర్మేందర్ పాల్గొన్నారు., కీసరలో నిర్వహించిన కార్యక్రమాల్లో సర్పంచ్ మాధురి, ఎంపీటీసీస భ్యుడు టి.నారాయణ, నాయకులు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు. నాగారం మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు దొడ్డికొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



దొడ్డి కొమురయ్యకు నివాళులర్పిస్తున్న మేయర్ కావ్య తదితరులు

**ఘట్‌కేసర్‌లో..**

మర్పల్లిగూడలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి హాజరై కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సురేందర్, మైసయ్య, సురేశ్, సాయికుమార్, కొండల్, మహేందర్, సత్తయ్య, వెంకటేశ్, మహేశ్, కుమార్, శివకుమార్ పాల్గొన్నారు.

**దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం**

**జవహర్‌నగర్:** తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరిలూదిన సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని జవహర్‌నగర్ మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు మండల సురేందర్ అన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా జవహర్‌నగర్ కార్పొరేషన్ అంబేడ్కర్ చౌరస్తాలో మేయర్ మేకల కావ్య, పలువురు కార్పొరేటర్లు, కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**కురుమ సంఘం నేతల నివాళి**

**మేడ్చల్:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్యకు మండల కురుమ సంఘం నాయకులు నివాళులు అర్పించారు. కొమురయ్య జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ కొడే మహేష్, నేతలు మధుకర్ యాదవ్,లాయక్ అలీ,రఫీక్, శంకర్, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో..**

మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాములు, ఇతర అధికారులు దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్‌ఓ రాంచందర్, సానిటరి ఇన్‌స్పెక్టర్ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.



మేడ్చల్‌లో ..



నాగారంలో..